# నావ



కొల్లూరులో పెంచులచ్చమ్మ నాటకం వేరుసు కోను వెల్లాళ్ళనుండి రాముదు మకాం పెట్టాడు. ఊ రొదిలి చాలాకాలమయిపోనట్టుంది. ముంజికాయల కాలం పోనేపోయింది. యింటిముందు తాడి పెట్ల కాయలు ఎవరోకరు కొట్టుకు తినేసి ఉంటారు. ముంజెలంటే చంద్రికి మా ప్రాణం. తనుంటే లేత కాయలు కోసిచ్చేవాడు. అది కన్నుల్లో ఏలెట్టి కసిక్కన పొడిసి, నీళ్ళుతాగేది. నీళ్ళుచింది ముకాన పడితే మాముచ్చటగా ఉండేది. ఐనా దాని పాణమంతా కొల్లూరులో దాని మేనమామ కొదుకుమీదే ఉంది. ఎన్ని పరాశకాలాడినా వూరుకునేది. కాని పెళ్ళిమాటెత్తితే మూంగాడి ముందు ముక్కు గోకినట్టుండేది. రాముదు నదుస్తూ అనుకున్నాడు.

అగ్గిపడకుండా యింటికెళ్ళాలని. ఆదమరిసి నిదరపోలేక పోయాడు. తూరుపున మక్క పొడవంగా లేసి బయలుదేరాడు. పెసర్లంక దాటి, గాజుల్లంక పక్కగా, రెల్లులంకలో నదుస్తున్నాడు. వాడి మనసంతా ఇంటిమీదే వుంది. దాని దుంపతెగా! అదొప్పుకో

> ఇయ్యాలప్పుడు చంద్రి కనిపిత్తే నాసామిరంగా ఎంత బాగుంటుంటదో. సుట్టూ ఎవరూలేరు. పైనసుక్కలు మల్లెపూలల్లే...

వటంలేదే. నోలెంతడిగినా ఇవ్వొచ్చు. దాని మనసంతా పాడయిపోయింది. ఆడేం మందెట్టాడో ఏమో! చంద్రి అందమే అందం! దాని ముక్కు కోటేరులాగా ఉంటుంది. పెదాలు దొండపళ్ళను వెక్కిరించినట్టుంటాయి. ముక్కుపోగుతో అది మాట్లాడుతుంటే పాణమే తీసిపోతుంది. కళ్ళు చారెడేసి చేసుకు, తనవంక సూత్తే భరించడమే కష్టం. ఎట్టాగయినా దాన్ని మనువాడాలి. దాని మనసులో దూరిపోవాలి. దాని గుండెల్లో కరిగిపోవాలి. రాముడు ఆలోచిస్తూ ఇసుకమీదకు వచ్చాడు. రాత్తిరి చల్లదనానికి హాయిగా వుంది. తాను కావాలని జనపచేలో మొక్కలు విరగదీసి పొందుకని మెత్తగా వేసిన పక్కకన్నా సుకంగా ఉంది.

ఇయ్యాలప్పుడు చంద్రి కనిపిత్తేనా సామిరంగా, ఎంత బాగుంటుందో. సుట్టూ ఎవరూ లేరు. పైన సుక్కలు మల్లెపూలల్లే యాలాడుతున్నాయి. దగ్గర్లో యేరు సరదాగా నడుస్తోంది. గాలికి యిసుక మీద గుర్తులన్నీ సెరిగిపోయాయి. గాలికి గీసిన బొమ్మల్లే ఇసుక మెలికలుమెలికలుగా వుంది. గంజెట్టిన సీర, మేకులుకొట్టి ఎండేసినట్టుంది. చంద్రి సీర మీద, విలగడంతీగ అద్దినట్టుంది.

రాముడు ఆసితూసి అడుగేశాడు. అరికాళ్ళు చల్లబడ్డాయి. మెత్తదనానికి పక్కలగిలి పుడుతోంది. ఇసుకమీద నడక ఆయిగా వుంది. ఆనందంగా ఉంది.

రాముడు చకచకా నడిసి యెనక్కుతిరిగి సూశాడు. తనపాదాల గుర్తులు అద్దకంపూలల్లే ఉన్నాయి. తనేసే నాటకంలో వేలాడగట్టే తెరగుడ్డ మీది బొమ్మల్లా గున్నాయి. రాములోరి పాదుకలల్లే నిండుగా వున్నాయి. సెంచులచ్చిమి నాటకంలో తను నరసింహుడి వేసం కడుతున్నాడు. చంద్రి సెంచులచ్చిమి కడితే బలేగావుంటుంది. అదొట్టి కొరకరాని కొయ్య. లేకపోతే ఎంత బాగుంటుందో? సూసేవాళ్ళకు కళ్ళు సెదిరిపోతాయి. దీపాల యెలుగులో యాసంతో దాన్ని సూత్తే జనమ తరిత్తుంది. దాని బాబుగాడొక యదవనాయాలు. ఆడికి బావమరిది కొడుకంటేనే పాణం. రాముడు వెనక్కుతిరిగి చూచాడు. మెత్తని యిసుకమీద పాదముద్రల వంక చూస్తూ నిలిచిపోయాడు. తస్సాదియ్యా! ఇట్టాకాదు అనుకున్నాడు. గుండ్రంగా గిరికీలుతీసి నడిశాడు. వంకెలొంకెలుగా నడిశాడు. వయ్యారంగా నడిశాడు. దొర నడిసినట్టు నడిశాడు. అన్నివైపులా సూసుకుని ఎవరూ, రావటంలేదనుకున్నాడు. ముచ్చటగా యేలు వంపు తిప్పి నోట్లోపెట్టి  లేశాడు. నవ్వుకుని పాట అందుకున్నాడు.

చెట్టు లెక్కగలనే చెంచిత, పుట్టలెక్కగలనే

పాట మొదలెట్టి, నరుస లంకించుకున్నాడు. సంభాషణలు చెప్పాడు. చేతులుతిప్పి ఎదుసుంగా సెంచులక్ష్మి వున్నట్టే మాట్టాడాడు. సంబరపడిపోతూ, దాని దుంపతెగ! అదొప్పుకుంటే, దానికీ నేరిపిద్దుగా అనుకున్నాడు.

ముందరే యేరుపారుతోంది. అంచుకొచ్చేదాకా వాడికీ లోకమే తెలవలేదు. కాళ్ళకు తడి తగిలేసరికి, అర్ధమయింది. కాస్సేపు నిలబడి నీళ్ళవంక చూచాడు. నెమ్మదిగా కదలిపోతున్న కెరటాలు. చల్లగా షక్కిలిగిలిపెడుతున్న జలాలు. చంద్రి నడకల్లే వూపుకుంటూ నడిసే వాగులు. వయ్యారాలు పోతూ కదిలే అలలు. కొసకన్నుతో చూసి నవ్వుకునే బుడగలు. వాడికేదికనిపించినా చంద్రి లాగానే ఉంది.

వాడుమళ్ళీ అటూఇటూ చూచాడు. పుత్తీతల గోలతప్ప మనిసి అలికిడిలేదు. కట్టుపంచా, పైపంచా వడ్డుమీదేసి యెట్లోకి నడిశాడు. లోతునీళ్ళల్లోకి వెళ్ళి, ముక్కుమూసుకుని, గుటకలేశాడు. వాడి పాణం చల్లబడింది. తాపం తీరిపోయింది. వళ్ళంతా తోముకుని, పళ్ళన్నీ రుద్దుకుని పుక్కిలించి వూశాడు. రాగాలు తీస్తూ నాలుగు బారలీదాడు. మళ్ళీ నిలబడి, రొమ్ముదాకావచ్చిన నీరు అటూయిటూ తెట్టకొట్టి, దోసిడితో పట్టుకున్నాడు. కడుపునిండా తాగి అమ్మయ్య! అనుకున్నాడు.

శ్రీకాకుళం వైపునుండి మనుషుల స్తున్నారు. చింతర్లంకనుండి సొరకాయలకావడి పైగా వెళ్తోంది. పోతార్లంక వైపునుండి యెడ్లబళ్ళు వస్తున్నాయి. రాముడు వడ్డెక్కి పంచెకట్టుకున్నాడు. గోసి బిగించి, చెంగులు పైకిదోపాడు. తోకపెట్టి తలగుడ్డ చుట్టుకున్నాడు. చకచకా యేరుదాటి అందుమీదున్న నావకానుకుని నిలబడ్డాడు.

అబ్బ! ప్రాణం ఆయిగావుంది. ఇంకాసేపుండి యెళ్తాననుకున్నాడు. దూరాన్నుండి ఇద్దరు మనుషులు నడిచివస్తున్నారు. ఆ వచ్చేవాళ్ళల్లో ఒక ఆడకూతురు కూడా ఉంది. యెనకాలే వత్తోంది.

రాముడు వాళ్ళంకే చూస్తూ నావమీద కూర్చున్నాడు. ఆ వచ్చే ముసలి వ్యక్తి ఇసుక తోలుకెళ్ళిన గోతిలో తొంగున్నాడు. ఆడపిల్ల తనవైపే వత్తోంది. నెమ్మదిగా నడుస్తూ దగ్గరలోకొచ్చింది.

"రాముడు పోల్చుకున్నాడు. వాడిగుండె కొట్టుకోటం పెరిగింది. ఆశబ్దం వినిపిస్తున్నట్టే వుంది. వళ్ళంతా పొంగిపోతున్నట్టుంది. మనసంతా సంబరపడిపోతున్నట్టుంది. వాడు కళ్ళప్పజెప్పి చూస్తూ కూర్చున్నాడు. కూర్చోలేక లేచి నిలబడ్డాడు.

ఆ అమ్మాయి పడవ దగ్గరకొచ్చి తలెత్తి చూసింది. రాముడిని గుర్తుపట్టింది. ఒకమాటు వెనక్కు తిరిగిచూసింది. దాని బాబు ఇంకా బయటికి రాలేదు.

రాముడో రెండడుగులు ముందుకేసి 'చంద్రీ' అన్నాడు.

ఆమె మాట్టాడలేదు.

'చంద్రీ! నేను రాముణ్ణి.'

'నాకింకా చూపుపోలా!' ఆమె కస్సుమంది.

'యే వూరెళుతున్నావే!'

నీకు చెప్పాలా? ఆమె రుసరుసలాడింది.

రాముడు మెలికలు తిరిగి పోతున్నాడు. చంద్రి లెక్కచేయకుండా దూరంగా చూస్తూ నిలుచుంది.

మీ మామింటికా?

చంద్రి రాముడివంక చూచింది. మూతివిరిసి, మాట్టాడకుండా నిలబడింది. జడతీసి, ముందుకేసికుని, పమిట సర్దుకుంది.

'మీ అయ్యవత్తాడులే! నా మాటవినూ,' అన్నాడు.

అది చెంపలమీద వెంట్రుకలు చెవులమీదుగా వెనక్కునెట్టుకుంది. ఆ కదలికకు, గాజులు మ్రోగాయి. వాడి గుండె పగిలిపోతున్నట్టుంది.

'చంద్రీ! నా మాట విను.' అన్నాడు.

'వినివిని యిసుగుపుట్టింది. చాలుగాని నోరు తెరవక.'

'నువ్వంటే నాకు పాణమే.'

'నాక్కాదు.'

'నోలిచ్చి మీ అయ్యని మెప్పిత్తావే.'

'నువ్వంటే నాకిష్టం లేదన్నావా!'

'వప్పేసుకోవే.'

అది గిరుక్కున తిరిగి, ముఖం వికారంగా పెట్టింది.

'నీ బోలోళ్ళంటే నాకు పడదు. సీదర' అంది.

పోలవరపు కోటేశ్వరరావు

'అంతేనంటావా?' రాముడు కోపంగా అడిగాడు.

'కాకపోతే, మరేంటి?'

వాడు మండిపోయాడు. 'చేసుకో, చేసుకో. మేన మామ కొడుకునే చేసుకో. చేసుకుని ఆ కొల్లూరులో ఊరేగు. ఆ తాగుబోతోడు తన్ని తరిమేస్తే కాని తెలిసిరాదు.'

చంద్రి నవ్వింది. 'కడుపుబ్బు తీరిందా?' అంది.

రాముడు కోపంతో నాలుగడుగులేసి ముందుకె ళ్ళాడు. ఆగిపోయాడు. వెనక్కు తిరిగి, 'యేరుదా టించనా?' అని అడిగాడు.

చంద్రి ముఖం తిప్పకుండా 'వేమా అయ్యొత్తా డు.' అంది.

'నీకు నీళ్ళంటే భయంగా చేయట్టుకో, తీసుకె ళ్తా.'

'నీ సాయమొద్దులే పోపో! పోయేవాడికే మొచ్చిం దీ మళ్ళీ మొదలెట్టావే?' అంటూ కాండ్రించి ఊసిం ది.

రాముడు తమాయించుకున్నాడు. కానీ వాడి ఆవేశం ఆగలేదు. పళ్ళు పటపటకొరికాడు.

చంద్రి వెనక్కు తిరిగి రాముణ్ణి చూసింది.

'వూరికే పళ్ళు నూరితే, నాకేమన్నా భయమను కున్నావా?'

రాముడికి వళ్ళుమండిపోయింది. దగ్గరకు వచ్చి చేయిలేపి,

'ఇన్నిప్పుడు లాక్కెళ్లి ఆ రెల్లుకంపలో పడేత్తా. ఎవడడ్డమొత్తాడో సూత్తా' అన్నాడు.

ఆమె తొణకకుండా 'ఏడిసేవ్ ఇట్టాంటి యదవ ల్ని సాలామందిని సూశాసింది.

రాముడుకి పూనకం వచ్చినట్టయింది. కాలితో ఇసుకను తన్నాడు. ఇసుకలేచి యేట్లో పడింది. పిడికి ళ్ళు బిగించి పడవమీద బాదాడు. తలగుడ్డ తీసి యిదిలించి, బుజాన వేసుకున్నాడు. పళ్ళసందున పడి క్రిందపెదవి చిట్లి రక్తం కారుతోంది.

చంద్రి పిలకల్లే ముకం తిప్పేసూచి తలతిప్పుకుం ది.

వోసి ముండ. దీనికెంత పొగరు అనుకున్నాడు. ఏంచేయటానికి పాలుపోలేదు. దాన్ని కిందకూ పైకి కొరకొరా సూత్తా నిలబడిపోయాడు.

తూరుపంతా తెలుపై పోయింది. బిందెలు చంక నెట్టుకుని జనం నదివైపు వస్తున్నారు. ఆరోజుల్లో యేటి నీరు త్రాగేందుకు పట్టుకెళ్ళేవారు. ప్రొద్దు న్నే స్నానంచేసి, బట్టలు ఝాడించి బుజానేసుకువెళ్లే వారు.

చంద్రిబాబు పంచెపైకి పట్టుకుని గుంటలో నుండి పైకెక్కాడు. దూరంగా పెళ్ళిపల్లకి వస్తోంది. అరటిగెలలు కట్టుకుని కావడితో ఒక వ్యక్తి నడిచిపో తున్నాడు.

రాముడు వెళ్దామనుకుని, పైపంచె తలకు చుట్టు కుంటున్నాడు. ఎగువనుండి రయ్యిరయ్యిన శబ్దం వస్తోంది. తలతిప్పి సూసేలోగానే కాళ్ళచుట్టూ నీ ళ్ళు చేరాయి. నావ వూపుగా కదిలి వడిలోకి జారు కుంటోంది. రాముడే చంద్రిని చెయ్యిపట్టుకుని బర బరా లాక్కెళ్ళాడు. అది భయంతో వణికి పోతోంది. అదాటుగా జరిగిన దానికి ప్రాణం కడగట్టినట్లయిం ది.

'చేసుకో చేసుకో, మేనమామ కొడుకునే చేసుకో. చేసుకుని ఆ కొల్లూరులో ఊరేగు.'

కాళ్ళకింద, మెడకింద చేయేసి చంద్రిని ఎత్తి నావలో దింపాడు. తాను కాళ్ళు వేలాడేసుకుని అం చుమీద కూర్చున్నాడు.

చంద్రికి నీళ్ళంటే చచ్చేటంత భయం. ఇప్పుడు ఎటుచూచినా నది పొంగిపోతోంది. ఇసుక మీదకు నీరు చరచరా పాకుతోంది. దూరంగా వచ్చే బిందెల జనం ప్రాణభయంతో వడ్డువైపుకు పారిపోతున్నా రు. గుడిసె బండివాడు ఎడతలు తీసి పలుపులు తప్పించి పారిపోయాడు. అరటిగెలలు కావళ్ళు అన్నీ వదిలేసి కాలికొద్దీ లగూ తీస్తున్నారు. చంద్రిబాబు దొర్లుకుంటూ, దొర్లుకుంటూ గట్టు చేరాడు. దారి లో వాడి కట్టుపంచె జారిపోయింది. తలగుడ్డ పడిపో యింది.

నది పాలపొంగులా పొంగిపోతోంది. నావ దానిష్ట మొచ్చినట్టు వడిలో కొట్టుకుపోతోంది. చుక్కాని లేక పోవడం వలన దాన్ని వడ్డుకు చేర్చటం చాలాక ష్టం. పైగా తెడ్డన్నాలేదు. గడేసినొక్కి ప్రక్కకుతి ప్పాలంటే అదీలేదు. రాముడు లోపలకు దిగి అంచు కానుకుని కూర్చున్నాడు.

చంద్రి దాని బాబు కొట్టుకుపోయాడని శోకా లు పెడుతోంది.

'యాడనబాకే! మీ బాబు వడ్డుకేసి గుటుకుతీశా డే!

చంద్రి నమ్మలేదు. పమిట చెంగు నోటికడ్డం పెట్టుకుని నెమ్మదిగా రాగాలు తీస్తూ ఏడుస్తోంది. దాని కళ్ళంట నీళ్ళు కారిపోతున్నాయి. కంటికాటుక కరిగి బుగ్గలనిండా అయింది. నుదుట సొగుబొట్టు చెరిగిపోయింది.

రాముడు దాని ముఖంవంక చూసి మాట్లాడ కుండా కూర్చున్నాడు. కొద్దిసేపటిముందు చంద్రి అన్నమాటలు గుర్తొచ్చాయి. వాడి గుండెల్లో గునపం దిగి నట్టుంది. ఐనా వాడేమీ మాట్లాడలేదు.

చంద్రి పమిటచెంగుతో కన్నీళ్ళు తుడుచుకుం ది. ముఖాన పట్టిన చెమట అద్దుకుని కూర్చుంది.

ఎండ మాడ్చేస్తోంది. పైట తలమీద కప్పుకో అన్నాడు.

చంద్రి కళ్ళు మూసుకు కూర్చుంది. రాముడు దాని పైట చెంగులాగి నెత్తిమీద కప్పాడు. అది కళ్ళు తెరిచి చూసింది. ఆ సానుభూతికి లోపలున్న దుఃఖ



చూస్తుండగానే సూరీడు నెత్తి
మీదకొచ్చాడు. బైటంతా మం
డబెడుతున్నాడు. చమటలు
కారిపోతున్నాయి.

మంతా అలలు అలలుగా పొంగింది. ఆగకుండా ఉబి కింది.

రాముడు సముదాయించలేదు. దానికళ్ళెంట దారగట్టి నీళ్ళు కారుతున్నాయి. పొర్లిపొర్లి ఏడ్చింది. పొంగొచ్చే దుఃఖాన్ని ఆపుకోవాలనుకోలేదు. రాగాలు పెట్టి ఏడ్చింది. తలబాదుకుంటూ ఏడ్చింది.

దానివాలకం చూస్తున్నకుందికీ రాముడికి మనసు కరిగిపోసాగింది. 'వూరుకోవే. మీ అయ్య కొట్టుకుపోలేదని చెపుతున్నానా? వినకుండా యేడుత్తావెందుకూ?' అన్నాడు.

రాముడు అబద్ధం చెపుతున్నాడని దాని నమ్మకం. తన ఏడుపు మాన్పించటానికే అలా అంటున్నాడని అనుకుంది.

అది వాడి బుజంమీద తలావించి కూర్చుంది.

'మవ్వేడవమాకే. నిన్ను చూస్తుంటే నాకూ కళ్ళెంట నీళ్ళొత్తున్నాయి.'

రాముడికి నిజంగానే కన్నీళ్ళు కారుతున్నాయి. వాడిది జాలిగుండె. ఎదుటి వారి బాధ చూసి ఏమాత్రం వోర్చుకోలేడు.

చంద్రి రాముడికళ్ళవంక చూచింది. తనపైట చెంగుతో వాడి కళ్ళు తుడిచింది.

రాముడిలో చలనం కలిగింది. వాడిలోని కళాహృదయం నదివడిలా అల్లుకుంది. ఇందాకటి నుండీ చెపుతున్నానా? వకటే శోకాలు పెడుతున్నావు. కళ్ళు తుడుచుకో! అన్నాడు.

అది మౌనంగా వాళ్ళవంక చూచింది. అప్పటిదాకా బాబుపోయాడనే బాధలో వుండి యేటి సంగతి పట్టించుకోలేదు. ఆశ్చర్యపోతూ అన్ని వైపులకూ చూచింది. నదినిండా నీరే. నల్లనీరంతా పోయి ఎర్ర నీరు కన్పిస్తోంది. లంకల మట్టూ తన్నుకుంటూ పైపైకి సెగిపోతోంది.

దానిగుండె చెరువై పోయింది. వెదిరిపోయి యేరై పోయింది. భయంతో రాముడి చేయిపట్టుకుంది. కళ్ళుమూసుకుని వాడి రొమ్ముమీద తల వాల్చింది.

రాముడికి యిదేమీ పట్టలేదు. దాని మన్నని, నల్లని, మెత్తని నిగ్గులమీద వల్చగా అంటుకున్న కాటుక పార కన్పించింది. దాని బుగ్గలు తుడిచాడు.

చంద్రి మాట్లాడలేదు.

ఒక చేత్తో చంద్రిముఖం పట్టుకుని, మళ్ళీ రెండు బుగ్గలూ మెత్తగా తుడిచాడు.

చంద్రి మౌనంగా వూరుకుంది.

ముఖాన జారిన వెంట్రుకలు వెనక్కి నెట్టి, తలమీద ముసుగు సరిచేశాడు.

అది కళ్ళెత్తి వాడి ముఖంలోకి చూచింది. ఎండకు చెమటలు పట్టి బిందువులుగా చెంపలవెంట జారుతున్నాయి.

'పైపంచె అంచుచూస్తూ చెంగంతా కాటుకయింది.' అంది.

రాముడు ఆ మాట పట్టించుకోలేదు.

'ఈయేటికి పోయేకాలం ఏం వచ్చిందో? ఇంత బిళ్ళబీటుగా తగలడింది'. అంది.

రాముడు మాట్లాడలేదు.

'మామా'!

ఏమిటన్నట్టు చూచాడు

'మా బాబు బతికే ఉన్నాడంటావా? దాని గొంతు బొంగురుపోయింది.

అంత అదృష్టమా అనుకున్నాడు లోలోపల, రాముడు.

'నువ్వు చూశావా?'

'చూశా'

'వడ్డుమీదకెళ్ళాడా?'

'ఎన్నితడవలు చెప్పనే. ఆడు బతికాడు. ఆడి పాణానికొచ్చిన భయమేమీలేదు. ఇప్పుడున్నదంతా మనం ఈ నీటిగండం తప్పించుకుని బతికి బయటపడాలిగదా! రాముడు మామ సొరవ చేసుకుని ఎత్తుకెళ్ళి నావలో వేయబట్టి సరిపోయింది. లేకపోతే అప్పుడే వరదపాలై పోయేదాన్ని అనుకుంది.

చూస్తుండగానే సూరీడు నెత్తిమీదకొచ్చాడు. బయటంతా మండబెడుతున్నాడు. చెమటలు కారిపోతున్నాయి. తాగాలంటే వంద్రుడునీళ్ళు గొంతు దిగవు. కడుపులో పేగులు కుతకుతలాడిపోతున్నాయి.

చంద్రికి ప్రాణభయం పట్టుకుంది. ఈ నిండేట్లో రాముడుమామే దిక్కు. తనకూ మామకూ ఈ నావొక్కటే ఆదరువు. తాను అనవసరంగా మామను తిట్టింది. ఇప్పుడయినా కసిగా వదిలేసి ఈదుకుపోతే తన గతేమయ్యేట్టు! భయంతో రాముణ్ణి గట్టిగా పట్టుకుంది.

'యేంటే వులిక్కిపడ్డావు. ఏమయింది' ఆడు అడిగాడు.

'మామా! ఏదైనా లంకలో చేరిపోదాం. నాకు బయంగా ఉంది' అంది. రాముడు దాన్ని దగ్గరకు తీసుకుని, నువ్వధైర్యం పడబాకు. నేనుపాయం సూత్తాను. అన్నాడు.


దూరంగా ఎదురుగా లంకకన్పిస్తోంది. యేటివడి, దానికి తగిలి మలుపుతిరుగుతోంది. రాముడు పరిశీలనగా చూచి లేచి నిలబడ్డాడు.

ఏంటిమామా లేచావ్? వాడు ఏట్లో దూకి ఈదుకు పోతాడేమోనని చంద్రి భయపడుతోంది.

రాముడు అది గమనించాడు. కట్టుపంచె ఊడతీసి, పైపంచె మొలకు చుట్టుకున్నాడు.

'నన్నొదిలేసి, ఈదుకుపోతావా మామా?' అని బావురుమని ఆడికాలు పట్టుకుంది.

రాముడు లోపల్లోపలే నవ్వుకుని, 'కాలాదులాశి!'



అన్నాడు.

అది కన్నీళ్ళెట్టుకుంటూ, గుడ్లప్పగించి చూస్తోంది. "ఆ కనిపించే లంక తిన్నగా వెళ్ళాక ఎగిరి దూకేద్దాం. సరేనా?"

'అమ్మనాయనో! నేను దూకలేను బాబో!' అంది.

'అదిగాదే సరిగ్గా విను. నాకట్టుపంచె వదేసి, ఒక సివర నావకు కడతాను. రెండోసివర పట్టుకుని వడ్డు మీదకు దూకుతా. అప్పుడు అంచుకొచ్చి ఆగుతుంది. సరేనా?'

అది భయంగా తలూపింది.

రాముడు అంచుమీదకు దూకాడు. వురవడికి నావ వాలుకుగుంజుకుని ఆగిపోయింది. అతికష్టంమీద సీమచింత చెట్టుకు పంచె మెలేసి, రాముడు నిలబడ్డాడు.

నావ ఆగిపోయింది. చంద్రికి చేయిచ్చి వడ్డెక్కించాడు. దానిభయమంతా కొట్టుకుపోయింది. చెట్టు కానుకుని నిలబడింది.

రాముడు యేటివంక చూశాడు. నది ఆగేటట్టు లేదు. యింకా వరద పెరిగేటట్టే వుంది. అన్నాడు.

చంద్రి బిక్కుబిక్కుమంటూ నిలబడింది. ... కొంచెం దగ్గరకొచ్చి అనుకునుంటుంది.

అదిగో అటుచూడు. చెట్లసందుగా పాకిడి కనపడుతోంది. పద యెళ్దాం. అని బయలుదేరాడు.

'నావేం చేద్దాం?' చంద్రి అడిగింది.

'చెట్టుకు కట్టేశాగా అదే వుంటుంది. పద ఆకలేస్తోంది.'

ఇద్దరూ సీమచింతల మధ్యగా నడిచి వెళ్ళారు.

పాకిట్లోనుండి ఎద్దులమెడ పట్టెడలోని గంటల మోత విన్పిస్తోంది. నడుస్తూనే రాముడన్నాడు. 'గొడ్లను ఇప్పినట్టు లేరు. ఎవరన్నా వున్నారో? యేమో?'

చంద్రి మాట్లాడకుండా నడుస్తోంది. ఇద్దరూ పాకిడిలోకి వెళ్ళారు. ఎడ్లూ, ఆవులూ, గేదెలు కట్టేసి వున్నాయి. గాట్లో మేత అయిపోయింది. పేడకళ్ళు తీయలేదు. పాకిడి వూడిసినట్టు లేదు. వీళ్ళని చూసి గొడ్లు మోరెత్తి నిలబడ్డాయి.

'పాపం! నీళ్ళు పెట్టినట్టు లేరు అన్నాడు'. చంద్రి నిట్టాడికానుకుని చూస్తోంది. లంకకు అన్ని వైపులా నీరు కనపడుతోంది.

గొడ్లను పలుపులు విప్పి, నీళ్ళకు తోలారు. పాడిగేదె సేపుకుని వుంది.

'ఇంకా పాలు తీయలేదు' అంది చంద్రి.

గొడ్లన్నీ నీళ్ళు తాగి తిరిగొచ్చాయి.

రాముడు పాకడంతా వెదికాడు. కొమతగాడు అన్నంతినే గుమ్మడిపూవు గిన్నె దొరికింది.

చంద్రి మంచినీళ్ళ బానమీద మూతతీసి చూసింది. నిండా నీళ్ళున్నాయి. అది సత్తుచెంబుతో ముంచుకుని, తాగింది. మరో చెంబుడు తెచ్చి రాముడికిచ్చింది. వాడూ తాగాడు.

దూడనొదిలి, పొదుగు కడిగాడు. గిన్నిలో పాలు పిండి, చంద్రికిచ్చాడు.

'ఇవేంచేయాలి మామా' అంది.

'తాగు'

'పచ్చిపాలా'

'కాసేనయ్యి వత్తాయా? తాగేయి'

"నావ ఆగిపోయింది. చంద్రికి చేయిచ్చి ఒడ్డెక్కించాడు. దాని భయమంతా కొట్టుకుపోయింది."

అది మాట్లాడకుండా తాగింది. రాముడు మరో గిన్నెడు పిండుకుని తానూ తాగాడు. మిగతావి దూడకొదిలి పెట్టాడు.

రాముడు పేడకళ్ళు తీసి పెంటపోగుమీద వేశాడు. పాలికట్ట పట్టుకుని పాకిడంతా వూడ్చాడు. చంద్రి గాట్లో కూర్చుని ఆలోచిస్తోంది.

'గొడ్ల నేంచేద్దాం మామా'

'దిగేద్దాం'

చంద్రి వితికర్ర అందించింది. ఇద్దరూ వాటిని యేటి అంచుకు తోలుకెళ్ళి చిన్నపాయలో దిగేశారు. అవి మోరలు పైకి లేపుకుని అవతలి వడ్డుకు యీదుకు పోతున్నాయి.

'ముదనష్టపేరు. ఇవ్వాళే రావాలా?' అంది చంద్రి.

రాముడికి కోపం వచ్చింది. 'మళ్ళీ ఏటిని తిట్టావంటే వూరుకోను' అన్నాడు.

'తిట్టనావదేంటి?' అది గొనుగుతూ అంది.

'ఏరు రాబట్టే చంద్రుదు పేరుకుని పంటలు పండుతున్నాయి. లేకపోతే, కరువొచ్చి జనమంతా సావాల్సిందే' అన్నాడు.

చంద్రి మాట్లాడకుండా వాడిపక్కనే నిలబడింది. నదికి అవతలవైపున వూరు కన్పిస్తోంది. ఈ చిన్నపాయపక్కనే ఊరుంది. ఆ వూళ్ళో వాళ్ళకు ఈ లంకలో పొలాలున్నాయి. ఇద్దరూ పాకడి దగ్గరకొచ్చారు. తూరుపుగా ఉన్న నది చాలా విశాలంగా కన్పిస్తోంది.


చంద్రి ఆదుర్దాగా అంది. 'మామా మన నావేది'

రాముడు అటూ యిటూ చూచాడు. 'పొలగొడవలో మరిసేపోయ్యాం. పడవదారిని పడవపోయింది' అన్నాడు.

'నీ కట్టుపంచెపోయింది.' అది కిలకిల నవ్వింది.

'పోయింది. ఇక పైపంచేగతి'

చంద్రి వాగెంక చూచింది. పైపంచె చుట్టుకుని నిలబడ్డాడు. గోచి పెట్టాలంటే సరిపోవటంలేదు. ఎర్ర మొలతాడు బిగుతుగా పంచెపైనవుంది. చాతీ చాలని పైపంచె మధ్యగా బలమైన కండరాలు కన్పిస్తున్నాయి. రాముడు అటూ ఇటూ సర్దుకుంటూ,



ఒకటి చంద్రి కాలిమీద పాకింది — అది బెదిరిపోయి 'బాబో, నాయనో' అంటూ రాముడ్ని వాటేసుకుంది.

ఆల్ ఏస్తున్నాడు.

చంద్రి ఫక్కున నవ్వింది.

రాముడు ఆశ్చర్యపోతూ దానిముకంలోకి చూశాడు. పొద్దుటినుండి శోకాలూ, రాగాలూ తప్ప దాని ముకంలో వెలుతురేలేదు.

చంద్రి వాడిని పరిశీలనగా చూస్తోంది.

'ఏంటి చూత్తున్నావ్?'

'ఏంలేదు'

'చెప్పేదేం లేదా'

'మరి నవ్వావెందుకో?'

అది మళ్ళీ నవ్వింది.

రాముడు కళ్ళెగరేసి, దాని కళ్ళల్లోకి చూత్తూ 'పంచెసొల్లా, అవేనా' అన్నాడు.

చంద్రి సిగ్గుపడింది. రాముడు పైకి కనపడకుండా లోపలనవ్వుకుని, దాని తస్సాదియ్యా ఇది కాంగ్రెంచి పూత్తుందా? దాని సంగతేమిటో తేలవకపోతే నా పేరు రాముడేకాదు అనుకున్నాడు.

'లంకలోకి నీళ్ళొక్కాయి' రాముడన్నాడు. చంద్రి అటూయిటూ చూసి ఇది కూడా మునుగుతుందేమో? అంది.

'ఎందుకు మునగదూ? మునిగిపోతుంది' అన్నాడు రాముడు.

'ఓరి దేముడో! లంకమునిగితే దిక్కేముంది దేముడో' అని శోకాలు తీసింది.

'నువ్వు రాముడో, దేముడో అని మొదలెట్టావా, వేసీదుకుపోతా. ఎప్పుడూ ఏడుపొకటి దొరికింది. ఏడుపు' రాముడు కసురుకున్నాడు.

చంద్రి కటిక్కిన నోరుకట్టేసింది.

పల్లాలెంటపడి, లంకమీద జాలుగా నీరు పాగింది. ఇంకాసేపటికి పొద్దుగూకుతుంది. రాత్రంతా ఎలాగడపాల్రి అనే ఆలోచనతో రాముడు గొట్టుమిట్టాడుతున్నాడు.

వాడికి మంచి ఆలోచనే తట్టింది. గొడ్లను కట్టేసిన తాళ్ళన్నీ కలిపి వెన్నుగాడికి వేలాడకట్టాడు. కర్రలు, వాసపుముక్కలూ పోగుచేసి ఉయ్యాల తయారు చేశాడు. దానిమీద ఎండు వొప్పకట్టలు విప్పదీసి పరిచాడు. కొమతగాడి చాపతెచ్చి పైనవేశాడు.

ఆ మాటకు చంద్రికి బయమేసింది. అది బెదురుతూ అడిగింది.

'మామా! మా బాబు వద్దుమీదకెళ్ళాడంటావా?

నా మాటమీద నమ్మకం లేదంటే?'

'వుందిలేగాని' అది వసిగింది.

'ఐతే సత్తెప్రమాణంగా చెపుతున్నా మీ బాబు పంచె వూడిపోయినా కట్టుకోకుండా యిసుకలో పడి వకటే పరుగు నేసూశా!' అంటూ రాముడు చంద్రి నెత్తిమీద చేయేసి ప్రమాణం చేశాడు.

మట్టూ నీళ్ళు చేరేసరికి ఎలికలు బిలబిలా చావట్లోకొచ్చిపడ్డాయి. ఒకటి చంద్రి కాలుమీద పాకింది. అది బెదిరిపోయి బాబో, నాయనో అంటూ, రాముణ్ణి వాటేసుకుంది. ఆడు అనుకోకుండా జరిగిన దానికి కంగారుపడుతూ ఏంటి? ఏంటి? అంటూ దాన్ని పట్టుకున్నాడు.

'ఏదో కాలుమీద పాకింది'

'అట్టాగా! పదపద మట్టూ నీళ్ళు చేరుతున్నాయి. ఏ పురుగో పాకుతో వచ్చినా రావొచ్చు' అంటూ దాని చేయిపట్టుకుని వూయిలదగ్గరకు తీసుకొచ్చాడు. అది భయపడిపోతూ వాడిని వదలకుండా పట్టుకుంది.

'చెయ్యట్టుకో, నేను పైకి లేపుతా, పైకెక్కికూసో!' అన్నాడు. చంద్రి వప్పుకుంది. దాని పట్టుకుని సాయంచేశాడు. కుదరలేదు.

'ఆలోచనలేకుండా రొమ్ముమెత్తునకట్టా. నీళ్ళొత్తయ్యనుకున్నాగాని ఎక్కడ మెట్టాగని తోపనేలేదు' అన్నాడు.

చంద్రి మాట్లాడలేదు.

సూడు ఇలా ఎంతసేపు నుంచుందాం? సావిట్లోకి కూడా నీళ్ళొచ్చేత్తున్నాయి. అన్నాడు.

చంద్రి భయంతో బిగదీసుకుపోయింది.

నువ్వు సరిగ్గా నుంచో, నేను నడుం పట్టుకుంటా. వూపుగా ఎగిరి వాబుజంమీద కూసో. అక్కడనుంచి వుయ్యాలమీదికెళ్ళు అన్నాడు.

అది వప్పుకుంది. రాముడు చీకట్లో దాని చంకలకింద చేయివేసి, నెమ్మదిగా తడిమాడు. దాని నడుం పట్టుకోబోయాడు. అది కిలకిలా నవ్వి పక్కలిగిలెదుతోంది అంది.


నేను ఉపాయంగా లేపాలనుకుంటే నీకు పక్కలిగిలిగా ఉందా.

ఉండ్రేమిటి! అది మళ్ళీ నవ్వింది.

ఆడూ నవ్వాడు. ఊ సరిగా నుంచో, అదిగో, అద్దదిగో అంటూ పైకి లేపి భుజాన కూర్చోబెట్టుకున్నాడు.

చంద్రి అంతా చూస్తూ కూర్చుంది. వాడు చకచకా పని చేస్తుంటే కండరాలు కదులుతున్నాయి. పైపంచె చాలటంలేదు. వాడి శరీరం దానిలో దాగలేకపోతోంది.

రాముడు మామకు మంచి తెలివి తేటలున్నాయి అనుకుంది. వాడిమీదున్న అభిప్రాయాలు ఆ కష్ట సమయంలో మారిపోతున్నాయి. మేనమామ కొడుకు ఎర్రగా ఉంటాడని తాను మోజుపడింది. కాని రాముడు నల్లగా ఉన్నా అందంగా ఉంటాడు. వాడి ముక్కూ, ముఖమూ తీరేవేరు. నలుపైతేఏం గాని, వాడి ముఖాన కళుంది. నవ్వితే మల్లెపూలు రాలినట్టుంటుంది. వంకెలొంకెల జులపాలతో వాడి ముఖం మబ్బుల్లో చందమామ మాదిరిగా



ఉంటుంది. ఎంత సురుగ్గా పనిచేత్తున్నాడు! ఎంత ఉపాయంగా ఉయ్యాల కట్టాడు. వాడి కళ్ళనిండా అందమే! తాను ఎప్పుడు సూసినా అగ్గిమీద గుగ్గిలంగా ఉండేది. ఇట్టా సూడనేలేదు. అనవస రంగా ఈడిని మాటలన్నాను. కాండ్రించి ఊశాను. ఇవన్నీ లోపలెట్టుకుంటే, ఈ పాటికి శవమైపోయేదాన్ని— మామ పాణం కాపాడాడు. మామ మనసు మంచిది.

చంద్రికెన్నో ఆలోచనలు ముట్టుకున్నాయి. దానికి నలుపులోనే వాణ్యత కనిపిస్తోంది. అందుకే వాడిని పైనించి కిందకు, కిందనుండి పైకి దొంగ సూపుల్తో సూసుకుంటోంది.

ఈడికి వల్లంతా సురుకే, అందుకే ఉడతరాము డని పిలుస్తారు అనుకుంది. చంద్రి ఎందు పరక కొరుకుతూ కూర్చుంది. పని చేసుకుంటూనే, దాన్ని గమనిస్తున్నాడు రాముడు. దీని తస్సాలరగడ! దీని చెట్టేంటో తేలుత్తా అనుకుంటూ చాప సర్దుతున్నాడు.

చీకటి పడబోతోంది. ఆకాశమంతా ఎర్రబా రింది. పీమ తుమ్మచెట్లమీద గూళ్ళల్లో పక్షులు కేరింతలు కొడుతున్నాయి. రాముడు చావడి బయటికొచ్చి పొద్దెంక చూస్తూ నిలుచున్నాడు.

చంద్రి వెనకనేవచ్చి, 'చావడీ గొడ్లూ ఏమైపోయాయోనని తెలుసుకోటానికి ఒకరూ రాలేదు'' అంది.

'గొడ్లెళ్ళాయిగా. వాటిని మాసి, నమ్మండరు!

'కొమతగాడన్నారాడా?'

'ఆడు పొద్దున్నే యేటికెళ్ళి, కొట్టుకు పోయుంటాడు'

దానికి భయంపట్టుకుంది. రాముడెంబటే అనుకుతిరుగుతోంది. వాడు ఎరగనట్టు ఊరుకు న్నాడు.

చావట్లోకి వచ్చి ఉయ్యాల ఊపి సూశాడు. అది నెమ్మదిగా కదుల్తోంది. వాడు లోపలే నవ్వుకుని ''చీకటి పడబోతోంది. రా! ఇరాత్తిరికి దీనిమీద పడుకో. రేపు పొద్దుపొడిశాక ఆలోశన సేద్దాము'' అన్నాడు.

''నువ్వెక్కడొడుకుంటావ్?''చంద్రి అడిగిం ది.

''నేనా?'' రాముడు దానివంక మాత్తూ ''రాత్తిరికి చావడి మీదకెళ్ళి వడికొప్పున కూర్చుం టా'' అన్నాడు.

''నేనొక్కదాన్నే దీనిమీద పడుకోవాలా?'' అది భయపడుతూ అన్నది.

''ఏం చేద్దాం? రెండు ఉయ్యాలల్లేవుగా?'' అన్నాడు.

''నేను పైకెక్కుతా'' నెమ్మదిగా అంది చంద్రి

''అక్కడ పడుకోటానికి వీల్లేదు''

''ఐతే, నువ్వు—?''

రాముడు దానెంకసూసి, ''సరిగ్గా సెప్పరాదో ?'' అన్నాడు.

సావిడి దగ్గర్లో నీళ్ళజాలు చరచరా సాగిపోతోం

“

రాముడు సమాధానం చెప్ప కుండా దానివైపు తిరిగి తొడ పాశం పెట్టాడు.

”

ది. చంద్రి మాట్టాడకుండా బుగ్గన చెయ్యెట్టుకు ని, వాడివంక సూత్తూ నిలబడింది. రాముడులేచా డు. 'ఎందుకయినా మంచిది, ఇంకే మన్నాయని కొచ్చేయి ఉంటాయేమో సూసొత్తా' అంటూ దొడ్లోకి వెళ్లాడు.

చావిట్లో చీకటిగా ఉంది. అన్నివేపులనుండి ఏటిమోత వినబడుతోంది. యేట్లో ఎన్నోకొట్టుకు పోతుంటాయి. పాకలూ, పాములూ బళ్ళూ, నాగళ్ళూ, చెట్లూ, చేమా వరదలపాలయ్యుంట్లా యి. పురుగూ పుట్రా సంగతి చెప్పేనేలేదు. ఏ రాత్తిరికాడో, అవి పాకుతూ వస్తే తానొంటరిగా ఏంచేయగలుగుతుంది. రాముడుమామ పాకపైకె ళ్ళి కూచుంటే, తనకు సాయమెవరు సేత్తారు.

తానెన్నోకూసింది. కాండ్రించి వూసింది. ఐనా రాముడుమామ పాణానికి పాణమడ్డంవేసి వడ్డెక్కిచ్చాడు. ఆడికింత పాణముని అనుకోకపోతి ని. పైపైన బులిపాలను కుంటిని. నలుపైతేమానే, ఎంత సురుకు. ఎంత సొరవ. ఎంత తెగవ! వాడు సొలీసొలని పంచెకట్టుకుని, చకచకా పనులు సేత్తుంటే సూడబుద్ధయింది. కాని, మామసూత్తే ఏమనుకుంటాడోనని పాణం పీకింది. చంద్రి మనసంతా వరదమాదిరిగావుంది. ఆవడిలో పాతం తా కొట్టుకు పోతోంది.

బైటనుండి రాముడుపిలిచాడు. 'చంద్రీ! తొరగా రాయే!' చంద్రిదూకుతూ ఎల్లింది.

రాముడు ఎండుజొన్నకట్టల చాటునుండి కాయలు బయటికి తీస్తున్నాడు. 'పాలేరుగాడు పుచ్చకాయలు, పందిరిదోసకాయలు, చిలగడదుం పలు దాచాడు. మనకు రేపూ, ఎల్లుండీ ఇవి సరిపోతాయి. ఈలోపు ఏదో పడవ వత్తుందిలే' అన్నాడు.

ఇద్దరూ వాటిని తెచ్చి, గంపలో వేశారు. ఉయ్యాలమీదకు చేర్చి, చెరో చిలకడదుంపా తింటూ కూర్చున్నారు.

'పాపం! ఆళ్ళు దాచుకున్నవి మనపాలబడ్డాయి' చంద్రి అంది.

వరసకుదిరితే అంతా ఇట్టాగే ఉంటుంది'

'ఆల్లేమయ్యారో! గొడ్డవంగతన్నా పట్టెంచుకో



> "పైపైన బురిపాలనుకుంటిని. నలుపైతే మానే, ఎంత సురుకు, ఎంత సొరవ, ఎంత తెగవ!"

కుండా వుండారు' మళ్ళీ పాతమాటే అడిగింది.

పొద్దున్నే యేటికెళ్ళుంటారు. వరదలో 'గోయిందా' అయిపోయుంటారు. వూళ్ళో వాళ్ళు కొమతగాడున్నాడని

చంద్రికి కాలుపట్టుచిక్కాక, వాడి బొడ్డుకింద పంచెమీద మడమానించి వూపుతీసుకుని ఎగిరింది. దాని కాలి పట్టాపట్టే పంచె పర్రున చిరిగింది.

రాముడు వూడిపోయిన పంచె బిగించుకుంటూ నా పాణాలు తీశావు గందే అన్నాడు.

ఏమయిందిమామా చంద్రి వుయ్యాలమీద కూర్చుని అడిగింది.

'నా పంచె చిరిగిపోయింది.'

'ఫరవాలేదులే.'

'రేప్పగలు గోపెట్టుకోవాల్సిందే.'

ఆ మాటకు చంద్రి గలగలా నవ్వింది.

'నీకు నవ్వులాటగా వుంది? ఆడు చిరచిరలాడాడు.

'చీర చించిత్తాలే. చుట్టుకుందువుగాని.'

'సరే పడుకో, పడుకో. నేను పైకెళతా అన్నాడు.

'చీకట్లో నాకు భయం.'

'నేను నీళ్ళల్లో తెల్లార్లూ నుంచోలేను.'

'ఎవరు నిలబడమన్నారు?'

ఏం చేయాలి? ఈ తడిలో ఎక్కడ కూసోను.

'కూసోవద్దు'

బాగానే వుంది. నాకు నిద్దరొస్తోంది.

'దానికి చెప్పక తప్పలేదు.'

'నువ్వొచ్చి పక్కనేకూసో'

నడిగలదానివే. నే కూసోలేను పైకెళ్ళిపడుకుంటా. రాముడు నిజంగానే వెళ్ళిపోతాడని దాని గుండె కొట్టుకోసాగింది. భయంతో కూనిరాగంతీసి ముక్కుచీదింది.

'ఏంటా ఏడుపు? పరాచకంగా ఉందా?'

'అది ఇంకొంచెం రాగం పెంచింది.'

'ఏడుపేడువు. నేపోతున్నా. నిలబడలేను' అంటూ కదిలాడు. చంద్రి అవురుమంటూ 'మావా నన్నొదిలి పోబాక మావా నీకు పుణ్యముంటుంది. మావా! మావా! చేయిపట్టుకుని బ్రతిమాలింది.

రాముడు మాట్లాడకుండా పైకెక్కి ప్రక్కన కూర్చున్నాడు. చందమామ పొడిచినట్టున్నాడు. బయట వెలుతురుగావుంది. రాముడు ఆలోచిస్తూ ఒకపక్క పడుకున్నాడు. దీనికున్న ముట్టిపొగరంతా దిగిపోయింది. ముక్కుకు తాడేశావా. ఏం చెపితే అది చేత్తుంది. తప్పొదియ్యా ఇది కాండ్రించి వూసుద్దా! అప్పుడే ఏమయింది. కాసేపు దాన్ని కాళ్ళట్టిచ్చితేగాని కసితీరదు అనుకున్నాడు. కానీ వాడిమనసు రెండో వైపున లాగుతూనేవుంది. దానిమీద ప్రేమతో నరాలు బాధపెడుతూనే ఉన్నాయి. మనసెంత చెప్పినా వినకుండా గల్లంతు చేత్తూనేవుంది. ప్రాణం పీకుతూనేవుంది. రాముడు పలకరించకుండా పడుకున్నాడు. అదికాసేపు ఆనుకుని కూర్చుంది. వాడిమీద చేయివేసింది. నెమ్మదిగా ప్రక్కనే పడుకుని మామా అంది.

విన్నన్నమాటలు మరిచిపో

రాముడు సమాధానం చెప్పకుండా దానివైపు తిరిగి తొడపాశం పెట్టాడు. చంద్రి లబోదిబోమంటూ ఏం సరసం మామా? 'అంతగట్టిగా గిల్లుతావు అంది.

తొడపాశం మరిచిపో రాముడు నెమ్మదిగా అన్నా

చంద్రికర్థమయింది. తను తూలి మాటాడి రాముడిమామ మనస్సు గాయపరచాననుకుంది. అందుకే తాను అంటుకున్నా ఆడుముట్టడంలేదు.

రాముడి ఎదుర్రొమ్ముమీద చేయేసి, 'కోపం పెట్టుకోకమామా!' అంది.

రాముడు మాట్లాడలేదు.

'తప్పయింది మామా'

వాడు సమాధానం చెప్పలేదు.

'నువ్వునాకు పాణంపోశావు మామా!'

అప్పుడూ వాడు మాట్లాడలేదు.

చంద్రి వాడి ఎదురొమ్ముమీద వెంట్రుకల మధ్యన వేళ్ళతో సాళ్ళుచేసింది.

రాముడు పట్టలేకపోయాడు. వుండోసి! అన్నాడు.

దాని మనసేమిటో పట్టేమిటో తెలిసి పోయింది.

చంద్రి రాముడి పెదాలమీదుగా వ్రేళ్ళు పోనిచ్చి మీసాలు లాగింది.

వాడు దాని వ్రేళ్ళు కొరికాడు. అది కుయ్యో, మొర్రో అంటూ వాడిని పొదుముకుంది.

వూపుకు వుయ్యాల కదిలింది. బరువుకు ముళ్ళు బిగుసుకున్నాయి. వాసాలు కిర్రుకిర్రుమంటూ వూరుతున్నాయి. చెట్లమీద పక్షులు ఆ వెన్నెట్లో కిలకిలమని అరిశాయి. తెల్లకొంగలు బారులుగా ఎగిరి, తిరిగివచ్చి వాలాయి. చల్లగాలికి ప్రాణాలు తేలిపోతున్నాయి. నది ఆగకుండా ఆవేశంగా ఎగిరిపడుతూ పోతోంది.

వైద్య సలహాలకు

డాక్టర్ కూటికుప్పల సూర్యారావు

## ప్రజావైద్య వేదిక

త్వరలో

పునః ప్రారంభం!

ప్రశ్నలు పంపండి

ప్రజావైద్యవేదిక,
ఉదయం నవతరం వారపత్రిక
7/1, ఆజామాబాద్,
హైదరాబాద్